నిప్పు రవ్వలు

ప్రసిద్ధ తమిళ నటుడు ఎమ్ జి ఆర్‌తో నటించే అవకాశం లభించిన సందర్భంగా కొత్త తార సంగీత అంతకుముందే తనను బుక్ చేసుకున్న ఒక తెలుగు నిర్మాతను కొంత యిబ్బంది పెట్టిందని గత సంచిక కాగిడా వెల్లడించింది. ఆ వార్తలో నిజాయితీకి నిదర్శనంగా ఆ నిర్మాత విజయబాబు ఫిలిమ్ ప్రొడ్యూసర్సు గిల్డ్‌లో సంగీత మీద కంప్లెయింటు దాఖలు చేశారు. సంగీత హేమాచౌదరీల్ని తెలుగు పరిశ్రమ బాయ్‌కాట్ చెయ్యాలన్న నిర్ణయానికి గిల్డు వచ్చినట్టు అనధికారవార్త. అయితే సంగీతది ఎంత తప్పు? హేమాచౌదరీది ఎంత తప్పు? అన్న నిర్ణయాన్ని రేపు ఫిలిమ్ ఛాంబర్ ప్రకటించాలి. ఏది ఏమైనా ఎప్పటికప్పుడు లేటెస్టు వార్తలందివ్వడంలో కాగడా ఒక్కటే ముందంజ వేస్తోందన్నదానికి యీ సంగీతోపాఖ్యానమే తార్కాణం. అయితే ఫిలిమ్ ఛాంబరు ఎమ్ జి ఆర్‌ను కాదని సంగీతకు వ్యతిరేకంగా విజయబాబును ఎంతవరకూ సమర్థించగలదన్నదే కాగడా అనుమానం! విజయబాబు నాగిరెడ్డి కాడు. రామానాయుడూ కాడు! కొత్త నిర్మాత! ఖర్మకాలి వచ్చాడు పరిశ్రమకు! యిదే సంగీత శ్రీపుల్లయ్యగారి విషయంలో యిలాగే చేసివుంటే!!

• • •

ప్రపంచ తెలుగు మహాసభలకు సహకారం అందించడంలో దూరంగా వున్నది ఒక్క జగ్గయ్యే! కారణాలు అనేకం. ప్రభుత్వంపిలిస్తే మొత్తం ఆర్టిస్టులందరూ పరుగెత్తారు. శ్రీ జగ్గయ్య కదలలేదు ఆయనకు కొన్ని ఆశయాలూ ఆదర్శాలూ వుండడం వల్ల.

ఆయన పాల్గొనక పోవడం వలన తక్కిన ఆర్టిస్టులందరూ కక్ష పెంచుకున్నారు. కాని శ్రీ జగ్గయ్య వ్యక్తిత్వం ముందు దాసోహం చేశారు. వాణిశ్రీని ఆర్టిస్టులందరూ కలిపి బహిష్కరించబోతే తగిన గుణపాఠం నేర్పింది శ్రీ జగ్గయ్య ఒక్కరే! (వాణిశ్రీ గొప్ప నటి గనుకా మహానటి గనుకా ఇది మరచిపోయి వుండవచ్చు) వాణిశ్రీ బహిష్కరణోద్యమం శ్రీ జగ్గయ్య ఎర్రటి చూపుతో కళావిహీనమయిపోయింది. అవసరమయితే శ్రీ జగ్గయ్యను అందరూ అప్పుడుగా ఉపయోగించుకుంటారు. అవసరం తీరిపోతే తీసిపారెయ్యడానికి ప్రయత్నిస్తారు. ఆరోజున వాణిశ్రీని పరిశ్రమ నుంచి తీసిపారెయ్యడానికి ప్రయత్నించిన సహనటీ నటులే యీరోజున ఆమెకు హారతులు పడుతూ జమునను తీసిపారెయ్యడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో శ్రీ జగ్గయ్య పేరు కూడా ఉపయోగించుకుంటున్నారు. జగ్గయ్యపట్ల జమున తప్పుచేస్తే (వైస్ ప్రెసిడెంట్‌గా) ఎవరూ సహించరు. జమున పతనానికి అది నాంది అవుతుంది. జమున సహజంగా వస్తుతహా పిచ్చిపిల్ల. కాకపోతే వాణిశ్రీ బహిష్కరణోద్యమంలో పాల్గొంటుందా? ఇప్పుడు మహానటుడు. అప్పుడప్పుడు తనహీరో శ్రీ జగ్గయ్యకు ఎదురు తిరుగుతుందా? అంత ధైర్యం ఆమెకు లేదు. ఎవరో సృష్టించి వుంటారు!

తక్కిన ఆర్టిస్టులూ జమునా ఒకటి. జమున ఆర్టిస్టుల సంఘానికి వైస్ ప్రెసిడెంటు! ఇప్పుడు జమున ఆర్టిస్టుల సంఘానికి తన రాజీనామా పంపించిందట! ఒకప్పుడు ఆర్టిస్టులందరూ జగ్గయ్యగారి కాళ్ళు పట్టుకున్నారన్న (వాణిశ్రీ విషయంలో) కారణంగా జమున యిప్పుడు ఆర్టిస్టుల సంఘాన్ని విలదీసిందట! ఒకప్పుడు శ్రీ జగ్గయ్యనే ఓడించుకుందాం అన్న ఆర్టిస్టులు యిప్పుడు శ్రీ జగ్గయ్యతో సఖ్యతను పాటించడం ఆమెకు యిబ్బంది అయిందట! ఆర్టిస్టుల సంఘంలో ఎవరు ఏమిటన్నది శ్రీ జగ్గయ్యకు తెలియదా! శ్రీమతి జమునకు తెలియదా! ఇదే విషయం కాగడాశర్మ ప్రస్తావిస్తే మొర్రో ఏదీ నాకు తెలియదంటూ తల బాదుకుంది జమున!

ఇలాంటి సంఘాలు వున్నా ఒకటే. పోయినా ఒకటే!

ఇదంతా జమున్ని గురించి సమర్థించడంకాదు. ఆమె వ్యక్తిత్వంమీద బుద్ధున్నవాడికెప్పుడూ అనుమానం వుండదు. కాని యీ విషయంలో మాత్రం ఆమె నిజాయితీ పరురాలు. ప్రభాకరరెడ్డినీ, రాజుబాబునీ యిత్యాదుల్ని సంఘంలో సభ్యులుగా నమ్మి వాళ్ళు చెప్పేది వేదవాక్కుగా తీసుకుని ఎవరు వ్యవహరించినా అది చాలా ముప్పు! జమున ఉత్తమురాలు అని చెప్పడం కాదిక్కడ మా వుద్దేశ్యం! తన జీవితంలో దశాబ్దాలుగా ముడిపడ్డ ప్రముఖుల్ని కించపరచగల శక్తి ఆమెకి లేదు. అదొక్కటే మా నమ్మకం.

ఈ సినీఆర్టిస్టుల సంఘంలో రకరకాల రభసలు మాసానికి ముప్పై వస్తున్నాయి. ఇందుకు కారకులు శ్రీ జగ్గయ్య కారు. ఎన్. టి. అర్ కారు. ఎ ఎన్. అర్. కారు! మరి ఎవరు ప్రభాకరరెడ్డీ రాజుబాబూ వీళ్ళేనా!!!

ఆర్టిస్టుల సంఘంలో శ్రీ రామారావు లేరు. నాగేశ్వరరావు లేరు. పిచ్చి పిచ్చి బహిష్కరణలూ. పిచ్చిపిచ్చి అపవాదులూ పిచ్చిపిచ్చి నిర్ణయాలూ ఏమిటి యివన్నీ!?

(తరువాయి 20 వ పేజీలో)



అహంకారానికి, మానవత్వానికి సంఘర్షణ!

దాసరి నారాయణరావు

రాజేంద్రకుమార్ సమర్పించు ADITHYA CHITRA ఆదిత్యచిత్ర

మనుషులంతా ఒక్కటే


ఈస్ట్మన్ కలర్

నిర్మాతలు:
దుడ్డు వెంకటేశ్వరరావు,
వి.మహేష్

సంగీతం:
ఎస్.రాజేశ్వరరావు

ఛాయ: కన్నప్ప

శ్రీ ఫిలింస్



: సంతోష్ పిక్చర్స్ ఒరిస్సా & నార్త్: శారదా ఎంటర్ ప్రైజెస్

నిప్పురవ్వలు

(17వ పేజీ తరువాయి)

శ్రీ డూండీ నిర్మిస్తున్న (త్రిమూర్తి ప్రొడక్షన్స్) చిత్రంలో సత్యనారాయణను తొలగించినట్టు వార్త. కాల్‌షీట్ యిచ్చి ఎగవేసినట్టు నిర్మాతల వాదం. అసలు యివ్వనేలేదని సత్యనారాయణ వాదం. ఒక్కొక్క ఆర్టిస్టుకి పాతికేసి చిత్రాలున్నాయి యిప్పుడు. ఒకేరోజు అయిదారు చిత్రాల్లో నటించేస్తున్నారు. ఎంత డైరీ మెయిన్‌టైన్ చేసినా యీ పరిస్థితుల్లో ఎవరి కెప్పు డిచ్చింది ఎంత కరెక్టుగా వుంటుంది గనుక. పాపం-డూండీ ఒక్కరేగాదు విక్టిమ్ ఎందరో అనుభవిస్తున్నారు యిలాటి బాధలు. అనుభవించక తప్పదు వాళ్ళే కావాలనుకున్నప్పుడు!

• • •

దాసరి నారాయణరావు దర్శకత్వంలో హైద్రాబాద్‌లో ఏకకాలంలో మూడు చిత్రాలు తయారౌతున్నాయి- "ఫరవాలేదు అన్నపూర్ణా స్టూడియోకి కావలసినంత పని. హైద్రాబాద్ ఫిలిం పరిశ్రమకి నిలయమైపోయి స్టేట్" అని ఆనందించా డొకాయన "నీ ముఖం! ఆ మూడు చిత్రాల్లో ఒక్కటి కూడా స్టూడియోలో తియ్యడం లేదు. మూడూ అవుట్‌డోర్సులోంచే తయారౌతున్నాయి!" కొట్టి పారేశాడొక పెద్ద నటుడు! "అలాటప్పుడు హైద్రాబాద్‌లో ఎందుకు తీసుకోవడం? మద్రాసులోనే తీసుకోవచ్చుగా?" ప్రశ్నించాడు మళ్ళీ మొదటి పెద్దాయన. "సబ్సిడీకోసం!" ప్రశ్నపూర్తిగా వినకుండానే అరిచేశాడు నటుడు! "ఇంతకీ హైద్రాబాద్ మద్రాసులా ఫిలిమ్ పరిశ్రమకు కేంద్ర మౌతుందంటావా?" ప్రశ్నించాడు పెద్దాయన. "నా ముఖమౌతుంది. ఎక్కడా కేంద్రంకాదు, మద్రాసును పాడు చేశారే తప్ప!"-కర్కశంగా జవాబిచ్చాడు నటుడు. నిజానికి నిజమైన నిజం యిది అనిపిస్తోంది మద్రాసును చూస్తుంటే!

వనజ గిరిజ

వనజా మూవీస్ వారి 'వనజ గిరిజ' మద్రాసులోని పత్రికలవారికి ప్రదర్శించారీ మధ్య. నిర్మాత కుప్పుస్వామి. దర్శకుడు జర్నలిస్టుగా జగమెరిగిన గౌతమ్.

ఒకడి కారణంగా సకుటుంబంగా నాశనమై పోయిన ఒక యిల్లాలు (జమున) మరుజన్మలో అతగాడికి భార్య కావడం, కథా క్రమంలో తక్కినపాత్రలన్నీ ఆమె జన్మ రహస్యాన్ని గుర్తించడం యిందులోని ప్రధాన సారాంశం. కథలో కొత్తదనం వుంది. ప్రతి జన్మకూ పూర్వజన్మ కంటిన్యూయిటీ ఒకటివుంటుందని ఒప్పుకోగలిగిన వాళ్ళందరూ యీ కథా కథన సారాంశాన్ని హర్షిస్తారు.

జమునకన్న కొస్త వయస్సులోవున్న పిల్లను నాయికగా వేసివుంటే కొస్త గ్లామర్ దక్కేది చిత్రానికి. భవాని (కొత్తతార) సెలక్షన్ బాగుండలేదు. ఒక ముఖ్యమైన పాత్రలో చంద్రమోహన్ కొస్త రాణించగా పాత్రకాని పాత్రకు ఒప్పుకున్న రామకృష్ణను గురించి కించిత్తు బాధ కలుగుతుంది. పూర్వజన్మలో జమున కుటుంబాన్ని నాశనం చేసి యీ జన్మలో ఆమెకు భర్తగా వచ్చిన సత్యనారాయణ నటన సాధారణ స్థాయిలోవుంది. అసాధారణంగా, ఎవరూ నటించలేదు. పాటలు సామాన్యంగా వున్నాయి మొదటి నాలుగైదురీళ్ళు బోరుకొట్టించినా తరువాత కథ వేగాన్నీ దర్పాన్నీ పుంజుకుని కూర్చోనిస్తుంది కుర్చీల్లో.

కథలో థ్రిల్స్ తీసుకురావడానికి మొదటి నాలుగైదు రీళ్ళలో కొస్త చిక్కదనం దక్కించుకుందుకూ దర్శకుడు గౌతమ్ ప్రయత్నించి వుంటే తొలిప్రయత్నంలోనే పదిమెట్లు పైకెగిరి వుండేవాడు. దర్శకుడుగా చెడ్డపేరు రాదుగాని—రావలసినంత మంచి కూడా రాదు!



గోపాలరావు చుట్టూ గుంపులు

మద్రాసులో జైహింద్ సత్యం కారణంగా ఒకప్పుడు కీర్తిశేషులు నాటకం ప్రదర్శించబడింది. అందులో మురారిగా రావుగోపాలరావు అనే ఒకాయన నటించాడు. ఆయన ప్రతిభకు అడుగడుగునా ప్రేక్షకులు స్థంభీభూతులయి పోయారు. 'మహానటుడివి అయిపోతావు, సినిమాల్లో ప్రయత్నించు' అన్నారుచాలా మంది.

ఆ కీర్తిశేషులు మురారి అంటే రావుగోపాలరావు రాఘవ ఏకామ్రేశ్వరరావు తీసిన జగత్‌కిల్లాడీలులో విలన్ పాత్ర ధరించాడు. దురదృష్టమేమిటంటే అతడి వాయిస్ పనికిరాదనుకుని యింకొకరి వాయిస్‌తో డబ్ చేశారు! కుమిలిపోయాడు గోపాలరావు. కుమిలిపోయిన గోపాలరావుని శ్రీ వాణీ పిక్చర్సు మేడమీద ఓదార్చాడు శర్మ!

ఆతర్వాత అంతంతమాత్రం వేషాలు ఏవో ఏవో రెండో మూడో వేశాడు. ఈలోగా ఆంధ్రాయాజిటేషన్ వచ్చింది. ప్రజల్లో హీరో అయిపోయాడు గోపాలరావు. సైకలాజికల్‌గా నిర్మాతల గుండెలు దద్దరిల్లిపోయాయి. ఆ తర్వాత మొదటి వేషం యిచ్చింది ఎవరో తెలియదుగాని వాయిస్ డబ్ చెయ్యలేదు! ఇప్పుడు రావుగోపాలరావు టాప్! అతడి నటనకోసమే కాకుండా వాయిస్‌కోసం వెంటబడి గుంపులుగా వెంటాడుతున్నారు చాలామంది నిర్మాతలు. ఒకనాడు వాయిస్‌కు విలువలేని గోపాలరావు యీనాడు వాయిస్ ప్రధానంగానిలబడ్డాడు! వీళ్లూ మననిర్మాతలు!!

ఈనాడు జమునకు చిత్రాలుతగ్గాయి. ఆమె సాంఘిక కార్యకలాపాల్లోనూ, రాజకీయాల్లోనూ అనూహ్యంగా ప్రవేశించింది. రేపు ఆమె చిన్న మినిస్టరైతే తీరికలేని షూటింగులు! అమ్మా నువ్వు లేకపోతే మాకేరెక్టర్ లేదు, చచ్చిపోతాం అనే పాదాక్రాంతులు! ఏం చెప్పగలం? ఏరంగంలో పైనున్నా పైనున్నవాడి (లేదా పైనున్నదాని) పాదాలు పిసికి బ్రతికే పరిశ్రమ కాదా యిది! రావుగోపాలరావులాగే జమునకూ రేపు ప్యూచరు తిరిగి స్టార్టవుతుందేమో!

జమున కొత్తగా వచ్చివుంటే నిర్మాతలు వాయిస్ డబ్ చేసేవారేమో!